ఆకాశవాణి హైదరాబాద్

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 29.09.24 ఉదయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు మహారాష్ట్రలో 11 వేల 200 కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రారంభించి, జాతికి అంకితం చేస్తారు.

2. సీమాంతర ఉగ్రవాదం అనే పాకిస్థాన్ విధానం ఎప్పటికీ ఫలించదనీ , దాని పర్యవసానాలను ఖచ్చితంగా ఎదుర్కోవలసి వస్తుందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు.

3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ విదేశాల్లోని ప్రజలతో తమ మనసులోని భావాలను పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం 114వ సంచిక ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణి ద్వారా ప్రసారమవుతుంది.

4. జపాన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ పురుషుల 5 వేల మీటర్ల రేసులో భారత అథ్లెట్ గుల్వీర్ సింగ్ స్వర్ణ పతకం సాధించాడు.

## PM MAHARASHTRA PROJECTS

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు మహారాష్ట్రలో 11 వేల 200 కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్టులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించి , జాతికి అంకితం చే స్తారు. జిల్లా కోర్టు నుండి స్వర్‌గేట్ వరకు పూణే మెట్రో సెక్షన్‌ను ప్రారంభిస్తారు . దాదాపు 2 వేల 955 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్న పూణే మెట్రో ఫేజ్ 1 స్వర్‌గేట్-కట్రాజ్ పొడిగింపుకు కూడా ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. దాదాపు 5.46 కిలో మీటర్ల ఈ పొడిగింపు మార్గం పూర్తిగా

భూగర్భంలో ఉంది. దీనిలో మార్కెట్ యార్డ్, పద్మావతి, కత్రాజ్ మూడు స్టేషన్లు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం జాతీయ పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమం కింద 7 వేల 855 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేసే బిడ్కిన్ పారిశ్రామిక ప్రాంతాన్ని మోదీ జాతికి అంకితం చేస్తారు. ఢిల్లీ-ముంబై పారిశ్రామిక కారిడార్ కింద అభివృద్ధి చే సిన ఈ ప్రాజెక్ట్, మరాఠ్వాడా ప్రాంతంలో ఆర్థిక కేంద్రంగా ఉంది. మూడు దశల్లో అభివృద్ధి చేసేందుకు మొత్తం 6 వేల 400 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. పర్యాటకులు , వ్యాపారస్తులు, పెట్టుబడిదారులకు మరింత అందుబాటులోకి తెచ్చే విధంగా షోలాపూర్ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి ప్రారంభిస్తారు.

**NSD**

## REV. JAISHANKAR UNGA

సీమాంతర ఉగ్రవాదం అనే పాకిస్థాన్ విధానం ఎప్పటికీ విజయం సాధించదని , దీని పర్యవసానాలను ఖచ్చితంగా ఎదుర్కోవలసి వస్తుందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. గత రాత్రి న్యూయార్క్ లో జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వ సభ్య సమావేశం 79వ సంచికలో ప్రసంగిస్తూ... పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని విడిచిపెట్టడం , తీవ్రవాదాన్ని విడనాడడమే రెండు దేశాల మధ్య పరిష్కరించుకోవాల్సిన సమస్యలని డాక్టర్ జైశంకర్ అన్నారు. పాకిస్తాన్ దుశ్చర్యలు పొరుగు ప్రాంతాలను ప్రభావితం చేశాయని అన్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధమైనా , గాజాలో వివాదమైనా అంతర్జాతీయ సమాజం తక్షణ పరిష్కారాలను కోరుకుంటోందని అన్నారు. ఉగ్రవాదం ప్రపంచం కోసం నిలబడే ప్రతిదానికీ విరుద్ధమని, అది ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకించాలని జై శంకర్ పునరుద్ఘాటించారు.

**NSD**

## J&K - CAMPAIGN END

జమ్ముకశ్మీర్‌లో మూడవది, చివరి దశ శాసనసభ ఎన్నికల ప్రచారం ఈరోజుతో ముగుస్తుంది. ఈ దశలో మంగళవారం 40 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతాయి. 40 సీట్లలో 16 కాశ్మీర్ డివిజన్‌లో ఉండగా, 24 జమ్ము ప్రాంతంలో ఉన్నాయి. జమ్ముకశ్మీర్ లో అసెంబ్లీ

ఎన్నికలు మూడు దశల్లో జరుగుతున్నాయి. మొదటి దశలో 61 శాతానికి పైగా పోలింగ్ నమోదు కాగా , రెండో దశలో 56 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది. అక్టోబర్ 8న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

**NSD**

**PRESIDENT:**

యువ న్యాయవాదులు న్యాయం అందించే వ్యవస్థలో మార్పు తీసుకువచ్చే దూతలుగా మారాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు . హైదరాబాద్ సమీపంలోని షామీర్పేటలోని నల్సార్ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవంలో నిన్న న్యాయ పట్టభద్రులను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ దేశంలో ధనికులతో సమానంగా పేదలకు న్యాయం లభించదని ఈ పరిస్థితిని మెరుగు పరచవలసిన అవసరం ఉందని అన్నారు. న్యాయవాదులుగా విద్యార్థులు , కోర్టులు న్యాయం అందించేలా బాధ్యత కలిగి ఉండాలని అన్నారు . వారు నిజాయితీ , ధైర్యం అనే విలువలకు కట్టుబడి ఉండాలని రాష్ట్రపతి పేర్కొన్నారు. నాల్సార్ విశ్వవిద్యాలయం, పూర్వ విద్యార్థులు అందరూ భాగస్వాముల మద్దతు కూడగట్టుకుని దేశవ్యాప్తంగా మహిళ న్యాయవాదులు , న్యాయవిద్యార్థుల నెట్వర్క్ ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్రపతి సూచించారు . ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రతిభావంతులైన విద్యార్థులకు బంగారు పతకాలు సర్టిఫికెట్లు ప్ర దానం చేశారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ హైదరాబాద్ బొల్లరంలోని రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్ ను ప్రారంభించారు. కళా మహోత్సవ్ లోభాగంగా దేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని ఉత్సవంగా జరుపుకుంటున్నామని రాష్ట్రపతి చెప్పారు. ఈశాన్య రాష్ట్రాల కళా , సాంస్కృతిక వైభవాన్ని దేశవాసులకు పరిచయం చేసే ప్రయత్నమే ఈ భారతీయ కళా మహోత్సవ్ అని చెప్పారు. ఎక్కువ మంది ప్రజలు ఈ మహోత్సవాన్ని సందర్శించాలనీ రాష్ట్రపతి అభిలషించారు. మహోత్సవ్ లో ఏర్పాటు చేసిన స్టాళ్ళను రాష్ట్రపతి సందర్శించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, ఏడు ఈశాన్య రాష్ట్రాల గవర్నర్లు , తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈశాన్య

రాష్ట్రాల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సుఖాంత మజుందార్ , రాష్ట్ర పంచాయితీ రాజ్ మంత్రి అనసూయ సీతక్క హాజరయ్యారు.

MSL

**ఎన్ఇ పి 2020**

2020 నూతన విద్యా విధానం మౌలిక స్వరూపాన్ని అమలు చేయడం వల్ల వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో ఉపయుక్తంగా ఉంటుందని కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ అన్నారు. జాతీయ విద్యా విధానం పటిష్ట అమలుకు ప్రాధాన్యతను ఆయన ప్రస్తావించారు. హైదరాబాద్ ఇంగ్లీష్ విదేశీ భాషల విశ్వవిద్యాలయ ( EFLU) లో నిర్వహించిన "సఫాయి మిత్ర సురక్షా శివిర్" కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశ్వవిద్యాలయం కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, సైంటిఫిక్ పబ్లిషింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో కోర్సులు అందించి, ప్రస్తుతం ఇప్పు అందిస్తున్న కోర్సులతో వాటిని అనుసంధానించాలని డాక్టర్ సుకాంత మజుందార్ సూచించారు.

ఎన్ ఎస్ డి

**MANN KI BAAT:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ విదేశాల్లోని తమ మనసులోని భావాలను పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం 114వ సంచిక ఈరోజు ఉదయం 11 గంటలకు ఆకాశవాణి ద్వారా ప్రసారమవుతుంది. ఆకాశవాణి , దూరదర్శన్ నెట్ వర్క్ లోనూ , ఎఐఆర్ న్యూస్ వెబ్ సైట్ లోనూ, న్యూస్ ఆన్ ఎఐఆర్ యాప్ లోనూ ప్రసారమవుతుంది. ఎఐఆర్ , దూరదర్శన్ ప్రధానమంత్రి కార్యాలయం , సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ యూట్యూబ్ ఛానళ్ళలోనూ ప్రసారమవుతుంది. హిందీ ప్రసంగం వెంటనే తెలుగు , ఇతర అన్ని ప్రాంతీయ భాషలలో అనువాదం ప్రసారమవుతోంది.

NSD

## GULVEER SINGH - NATIONAL RECORD

జపాన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ - పురుషుల 5 వేల మీటర్ల రేసులో భారత అథ్లెట్ గుల్వీర్ సింగ్ స్వర్ణ పతకం సాధించాడు. 13 నిమిషాల 11.82 సెకన్లతో గుల్వీర్ సింగ్ జాతీయ రికార్డు నెలకొల్పాడు. దీంతో అతను ఈ ఏడాది ప్రారంభంలో నెలకొల్పిన 13 నిమిషాల 18.92 సెకన్ల రికార్డును తానే అధిగమించాడు. ఈ ఏడాది మార్చిలో కాలిఫోర్నియాలో జరిగిన టెన్ ట్రాక్ మీట్‌లో పురుషుల 10 వేల మీటర్ల రికార్డును గుల్వీర్ సింగ్ రికార్డ్ సాధించాడు. దీంతో అతను దాదాపు 16 సంవత్సరాల క్రితం 2008లో సురేందర్ సింగ్ నెలకొల్పిన రికార్డును అధిగమించాడు.

**NSD**

## IMD-WEATHER

తమిళనాడు, కర్ణాటక, లక్షద్వీప్, కేరళలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రాబోయే రెండు రోజుల పాటు గోవా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని కూడా IMD పేర్కొంది. రానున్న రెండు రోజుల పాటు ఉత్తరాఖండ్ , హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది.

**NSD**

**SHUKLA MP-I 29.09.2024**

**REV. JAISHANKAR UNGA**

External Affairs Minister Dr S Jaishankar has stated that Pakistan's policy of cross-border terrorism will never succeed and actions will certainly have consequences. He said this while addressing the 79th session of the UN General Assembly in New York last **night.** Dr Jaishankar said the issues to be resolved between the two countries are the vacation of illegally occupied Indian territory by Pakistan and the abandonment of its long long-standing attachment to terrorism. The External Affairs Minister criticised the neighbouring country, saying that Pakistan's misdeeds have affected others as well, especially the neighbourhood. He said Pakistan's

GDP can be measured in terms of radicalisation and its exports can be measured in the form of terrorism. He observed that Pakistan is now facing its own karma and underlined that a dysfunctional nation coveting the lands of others must be exposed and countered.

The External Affairs Minister said the world cannot be fatalistic about the continuation of violence on a large scale. He said that whether it is the war in Ukraine or the conflict in Gaza, the international community seeks urgent solutions. He stressed that terrorism is antithetical of everything that the world stands for and all its forms of and manifestations must be resolutely opposed. He also opined that the sanctioning of global terrorists by the United Nations should not be impeded for political reasons.

**CB/SUPARNA/0610**

**SHUKLA MP-I 29.09.2024**

**PM MAHARASHTRA PROJECTS**

Prime Minister Narendra Modi will inaugurate and dedicate to the nation various projects in Maharashtra worth over 11,200 crore rupees today through video conferencing. He will inaugurate the Pune Metro section from District Court to Swargate, which will also mark the completion of the Pune Metro Rail Project (Phase 1). The cost of the underground section between District Court and Swargate is around 1,810 crore rupees. The Prime Minister will also lay the foundation stone for the Swargate-Katraj extension of Pune Metro Phase 1, to be developed at a cost of around 2,955 crore rupees. This southern extension of approximately 5.46 km is completely underground and features three stations: Market Yard, Padmavati, and Katraj.

Mr. Modi will dedicate to the nation the Bidkin Industrial Area, a transformative project covering an expansive 7,855 acres under the National Industrial Corridor Development Program of the Central Government. It is situated 20 km south of Chhatrapati Sambhajinagar in Maharashtra. The project, developed under the Delhi-Mumbai Industrial Corridor, holds immense potential as a vibrant economic hub in the Marathwada region. The Central Government has approved this project with an overall cost of over 6,400 crore rupees for development in three phases. The Prime Minister will inaugurate the Solapur Airport, which will significantly improve connectivity, making Solapur more accessible to tourists, business travelers, and investors. The existing terminal building in Solapur has been revamped to serve around 4.1 lakh passengers annually. The Prime Minister will also lay the foundation stone for the memorial for

Krantijyoti Savitribai Phule’s first girls’ school at Bhidewada.
**CB/Suparna/**0403
**J&K - CAMPAIGN END**

The campaigning for third and final phase of assembly elections in Jammu and Kashmir will end today. Forty assembly constituencies will go to polls in this phase on Tuesday. Out of 40 seats, 16 are in Kashmir Division, while 24 are in Jammu region. Assembly elections in J&K are being held in three phases. While more than 61 percent polling was recorded in the first phase, second phase witnessed over 56 percent voter turnout. The counting of votes will take place on 8th October.

**Various Sources/0502**
**SHUKLA MP-I 29.09.2024**
**PM-MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani at 11 AM today. It will be the 114th episode of the monthly radio programme. It will also be the fourth episode after Mr Modi assumed charge of the Prime Minister for the third consecutive time. The programme will be broadcast on the entire network of Akashvani and Doordarshan, AIR News website and newsonair mobile app. It will also be live streamed on the YouTube channels of the AIR News, DD News, PMO and Information and Broadcasting Ministry. Akashwani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**CB/ANUPAM/PALLAVI/**0406
**SHUKLA MP-I 29.09.2024**
**IMD-WEATHER**

Indian Meteorological Department (IMD) has forecast heavy rainfall over Tamil Nadu, Karnataka, Lakshadweep and Kerala today. The IMD also predicted light to moderate rainfall over Goa, Madhya Pradesh, Maharashtra, Gujarat, Uttar Pradesh for the next two days. The Weather agency said that light to moderate rainfall is also expected over Uttarakhand, Himachal Pradesh, Punjab, Haryana, Rajasthan and Delhi for the upcoming two days.

**<><>PALLAVI/0557**

**SHUKLA MP-II 29.09.2024**

**GULVEER SINGH - NATIONAL RECORD**

Gulveer Singh, a 26-year-old Indian athlete, won the gold medal in the men's 5,000 meters race at the World Athletics Continental Tour in Japan yesterday. He set a new national record with a time of 13 minutes and 11.82 seconds. This broke his own previous record of 13 minutes and 18.92 seconds, which he had set earlier this year. Before that, the record was held by compatriot Avinash Sable. In March this year, Gulveer broke the men's 10,000m record at Ten track meet in California. He crossed the finish line in 27 minutes and 41.81 seconds and in doing so he improved on Surender Singh's old mark of 28 minutes and 02.89 seconds, set nearly 16 years ago in 2008. However, Gulveer's effort was not enough for Olympic qualification as he missed the Paris Games qualification time of 27:00.00 by over 41 seconds.

**CB/SUDHIR/NET/0354**